సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
శనివారం | 30 డిసెంబర్ 2023 | పేజీలు 8

### జీడీ నెల్లూరు వైసీపీ అభ్యర్థిగా
# నారాయణస్వామి...!
**- అధిష్ఠానం నుండి గ్రీన్ సిగ్నల్ - ముచ్చటగా మూడోసారి**



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ అభ్యర్థులను ఖరారు చేయడంలో నిమగ్నమై ఉన్నారు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా డిప్యూటీ సీఎం నారాయణస్వామిని ఖరారు చేసినట్లు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించిన వైసీపీ నాయకులకు నారాయణస్వామి ద్వారా సమాచారం అందింది. నారాయణస్వామి గంగాధర నెల్లూరులో ముచ్చటగా మూడోసారి పోటీ చేయనున్నారు.

### జగన్ లాంటి పాలకులు
# రాజకీయాలకు అనర్హులు

- రాష్ట్రాన్ని లూటీ చేయడానికి జగన్ అధికారంలోకి వచ్చాడు
- ల్యాండ్ టైటిల్ చట్టం తెచ్చింది భూములు దోచేందుకే
- ప్రజలకు ఇచ్చేది గోరంత.. పబ్లిసిటీ కొండంత
- కుప్పం నియోజకవర్గం శాంతిపురం సభలో చంద్రబాబు.







**రామకుప్పం, శాంతిపురం, మేజర్ న్యూస్:** జగన్ లాంటి పాలకుడు రాజకీయాలకు అనర్హుడని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని లూటీ చేయడానికి జగన్ అధికారంలోకి వచ్చాడని, ప్రజలకు సేవ చేయడానికి కాదని అన్నారు. ల్యాండ్ టైటిల్ చట్టం తెచ్చింది భూములు దోచేందుకేనని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చేది గోరంత..పబ్లిసిటీ మాత్రం కొండంత అని అన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా రెండో రోజు శాంతిపురం ఎన్టీఆర్ సర్కిల్ లో చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రసంగించారు."శాంతిపురం నాకు కొత్త కాదు ఎప్పుడూ వస్తూనే ఉంటాను. కానీ మీలో ఈ సారి ప్రత్యేకమైన అభిమానం కనబడుతోంది. మిమ్మల్ని చూస్తుంటే నాకు చాలా ధైర్యంగా ఉంది. నిన్న, నేడు మీ ఉత్సాహం చూశాక

మిగతా 2 లో

# సామాన్య భక్తులకే ప్రాధాన్యం
**- అచ్యుతం, శ్రీపథం బ్లాక్ల నిర్మాణానికి శంకుస్థాపన : చైర్మన్ భూమన**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం ప్రపంచం నలుమూలల నుండి విచ్చేసే వేలాది మంది భక్తులకు తిరుపతిలో మరింత సౌకర్యవంతంగా వసతి కల్పించేందుకు టీటీడీ అచ్యుతం, శ్రీపథం వసతి సముదాయాలు నిర్మిస్తున్నట్లు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి చెప్పారు. తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి(రెండు), శ్రీ కోదండరామస్వామి(మూడు) సత్రాల స్థానంలో అచ్యుతం, శ్రీపథం వసతి సముదాయాల నిర్మాణానికి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి ఈవో ఎవి ధర్మారెడ్డి తో కలసి శుక్రవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్బంగా చైర్మన్ మీడియాతో

మిగతా 2 లో



జగనన్న విద్యా దీవెన పథకం కు సంబంధించి బటన్ నొక్కి ప్రారంభించగా లబ్ధి దారులకు చెక్కు అంద జేస్తున్న జడ్పీ చైర్మన్ గోవిందప్పా శ్రీనివాసులు, ఎంపీ రెడ్డప్ప, చిత్తూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు

### అర్హత గల పేద వాడికి విద్యను అందించాలనే ఉద్దేశంతో
# జగనన్న విద్యా దీవెన
**- జెడ్ పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్న్యూస్:** పేద విద్యార్థుల కుటుంబాలలో వెలుగు నింపేందుకు ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి జగనన్న విద్యా దీవెన ద్వారా కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమంది పిల్లల చదువులకు అయ్యే పూర్తి ఫీజును రీయింబర్స్మెంట్ చేయడం జరుగుతున్నదని జెడ్ పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జూలై- సెప్టెంబర్ 2023 త్రైమాసికానికి సంబంధించి జగనన్న విద్యా దీవెన కార్యక్రమాన్ని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నుండి కంప్యూటరులో బటన్ నొక్కి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా జిల్లా సచివాలయం నుండి వర్చువల్ విధానం లో వీక్షించేందుకు పాల్గొన్న జెడ్ పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు ఎం పి ఎన్. రెడ్డెప్ప, జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్, చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు,నగర మేయర్ ఆముద జడ్పీ వైస్ చైర్ పర్సన్ రమ్య,రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బి.సురేష్, ప్రజా ప్రతినిధులు లతోపాటు. జిల్లా సాంఘిక, బిసి, గిరిజన

మిగతా 2 లో

### చంద్రగిరి కోటపై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి
# బీసీ నాయకుడా...?

- కలిసి రానున్న కుల సమీకరణాలు - గెలుపే లక్ష్యంగా అధినేత అడుగులు
- సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న యువ నాయకుడు బడి సుధా యాదవ్ పై టిడిపి దృష్టి - బడి సుధా యాదవ్ కు అరుణమ్మ ఆశీస్సులు



**చంద్రగిరి, మేజర్న్యూస్:** తెలుగుదేశం పార్టీలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. చంద్రగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఇప్పటివరకు పులివర్తి నాని ముమ్మరంగా తన ప్రచారాన్ని చేపడుతున్నారు. వారి కుటుంబ సభ్యులంతా ప్రచారం చేస్తున్నారు. అయితే టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మనసులో వేరే ఆలోచన ఉన్నట్లుగా తెలుస్తోంది. నియోజకవర్గంలో అత్యధికంగా బీసీ ఓట్లు ఉన్నాయి. బీసీ నాయకుల్ని ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తే ఎలా ఉంటుందని ఆలోచనలో ఉన్నట్లుగా సమాచారం. గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ అధినేత

మిగతా 2 లో

# మంత్రి పెద్దిరెడ్డిని కలసిన విసి



**తిరుపతి కార్పొరేషన్, మేజర్న్యూస్:** రాష్ట్ర అటవీ, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎస్వీయు ఉపకులపతి ఆచార్య వి శ్రీకాంత్ రెడ్డి కలిశారు. ఎస్వీయు వారి వీసీగా బాధ్యతలు చేపట్టి శుక్రవారం తిరుపతిలోని మంత్రి నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపరంగా కలిశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి తనవంతు సహకారమందిస్తానని, ఎస్వి యు అగ్రగామిగా తీర్చిదిద్దమని మంత్రి కోరారు.

# సాంఘిక సంక్షేమ చదివే పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్లో చదివే పదో తరగతి విద్యార్థి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఏ ఎస్ డబ్ల్యూ ఓ శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు ప్రేరణ తరగతులను శ్రీ లక్ష్మీనరసింహ విద్యాసంస్థల్లో నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ హరిబాబు సంక్షేమ అధికారులు శ్రీ లక్ష్మీనరసింహ విద్యాసంస్థల అధినేతలు ధనంజయ రెడ్డి దిలీప్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మరదవాడ,పాండూరు సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడలు




**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్ :** వరదయ్యపాలెం మండలం మరదవాడ సచివాలయ పరిధిలో కోలాహలంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ సాకమూరి లైలమ్మ కుమారుడు, సాకమూరి కుమార్ సంయుక్తంగా ఆడుదాం ఆంధ్ర క్రీడాలో క్రికెట్ కబాడీ పోటీలకు ప్రారంభోత్సవం చేశారు. జడ్పీటీసీ కుందాం వెంకటేశ్వర్లు,స్థానిక ఎంపీటీసీ హేమలత భర్త,వైసీపీ మండల కన్వినర్ దయాకర్ రెడ్డి అతిధులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో,ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల్లో అంతర్గతంగా యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. జడ్పీటీసీ కుందాం వెంకటేశ్వర్లు,సర్పంచ్ కవిత కిష్టయ్య, ఎంపీటీసీ అంకమ్మ చిన్నెయ్య,వైసీపీ మండల కన్వినర్ దయాకర్ రెడ్డి, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంరాజు, పంచాయతీ కార్యదర్శి తిరుమల, సచివాలయ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శిగా జోగి గురుమూర్తి



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శిగా జోగి గురుమూర్తి ఎంపికయ్యారు. అతను ఇతను కార్వేటి నగరం మండలం పాదిరిగుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర పనిచేస్తున్నాడు. విజయవాడలో రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఎన్నుకున్నారు. గతంలో గతంలో మండల పార్టీ అధ్యక్షుడుగాను, జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఎన్నుకొన్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగు తెలుగు దేశం నాయకుడు మృతి పట్ల సంతాపం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం కేఎం పురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మణి అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహానికి మండల అధ్యక్షులు చంగల్రా యాదవ్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి థామస్ సోదరుడు నిధి మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి గెలుపు ఎనలేని కృషి చేశారని వీరి సేవలు మరువలేమన్నారు. వీరి వెంట పార్టీ నాయకులు ధన శేఖర్ రాజు, సోమశేఖర్, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ద్రావిడ వర్సిటీ విసిగా ఆచార్య కొలకలూరి మధు జ్యోతి బాధ్యతలు స్వీకరణ



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షురాలిగా ఆచార్య కొలకలూరి మధు జ్యోతి బాధ్యతలను స్వీకరించారు. శుక్రవారం వర్సిటీ శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు ఆడిటోరియంలో వర్సిటీ బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో ఆమె సర్వమత పెద్దల ఆశీర్వాదం తీసుకుని బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య ఏ కే వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆచార్య కొలకలూరి జ్యోతికి అభినందనలు తెలుపుతూ ఆమె జీవిత నేపథ్యం గురించి వివరించారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం లో పీజీ లో గోల్డ్ మెడల్ తో పూర్తి చేసి శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో పీహెచ్డీ ని పూర్తి చేశారని తెలిపారు. అదేవిధంగా శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో తమిళ్లో పిజి డిప్లొమా, ఆంధ్ర యూనివర్సిటీలో అనువాదంలో పీజీ డిప్లమాలు పొందారని తెలిపారు. ఈమెకు హిందీ సంస్కృత భాషల్లో ప్రవేశం ఉందన్నారు. స్నాతకోత్తర స్థాయిలో 30 సంవత్సరాల బోధన పరిశోధన అనుభవం కలిగి ఉన్నారని... విశ్వవిద్యాల యంలో శాఖ అధ్యక్షులుగా, పార్టీ ప్రణాళిక సంఘం అధ్యక్షులుగా, పరీక్షల విభాగం డీన్ గా, యూనివర్సిటీ కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ డైరెక్టర్గా, ఉన్నత భారత్ సమన్వయకర్తగా 30 ఏళ్లకు పైగా వివిధ హోదాల్లో సేవలను అందించారన్నారు. తిరుపతి ఆకాశవాణి రిసోర్స్ పర్సన్ గా ఉన్నారని.. విక్రమ సింహపురి, వేమన, వేదిక్ విశ్వవిద్యాలయాలకు, కర్ణాటక రాష్ట్రం తుంకూరు విశ్వవిద్యాలయాల్లో తెలుగు పాఠ్య ప్రణాళిక సంఘం సభ్యురాలిగా ఆమె పనిచేస్తున్నారని అన్నారు. యు జి సి, ఐ సి ఎస్ ఎస్ ఆర్, ఐ సి హెచ్ ఆర్ ఏ ప్రాజెక్టులు పలు నిర్వహించాలని తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీలో మీరు తెలుగు సంఘ సభ్యురాలుగా పనిచేస్తున్నారని తెలిపారు. ఆచార్య మధు జ్యోతి అంతర్జాతీయ సదస్సులు వివిధ సభలో 300కు పైగా పరిశోధన పత్రాలు సమర్పించారన్నారు. 2011లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు, 2016లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గుర్రం జాషువా పురస్కారం, 2016లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉగాది విశిష్ట పురస్కారంతోపాటు అనేక అవార్డులు ఆమెను వరించాయన్నారు. ఇంత గొప్ప పరిశోధకురాలు అధ్యాపకురాలు వివిధ హోదాలలో విశ్వవిద్యాలయాల్లో సేవలందించిన ఆచార్య కే మధుజ్యోతి మన వర్సిటీకి వీసీగా రావడం శుభ పరిణామం అన్నారు. ద్రవిడ వర్సిటీ నూతన విసీగా బాధ్యతలు చేపట్టిన ఆచార్య కొలకలూరి మధు జ్యోతి మాట్లాడుతూ ద్రావిడ వర్సిటీ విసీగా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా గర్వకారణంగా ఉందన్నారు. 1998లో మా నాన్నగారు కొలకలూరి ఇనాక్ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విసీగా బాధ్యతలు స్వీకరించారని.. 25 ఏళ్ల అనంతరం నేడు తాను ద్రవిడవర్సిటీ విసీగా ఆయన ముందు బాధ్యతలు స్వీకరించడం చాలా రెట్టింపు ఉత్సాహంగా ఉందన్నారు. తన కుటుంబ సభ్యులు నాకోసం సమయం కేటాయించి ఇక్కడికి రావడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ద్రవిడవర్సిటీ వీసీ గా ఒక మహిళలను నియమించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయానికితాను ఆచరణలో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. తాను మూడేళ్ల పాలనలో ఇక్కడి విద్యార్థులు అమెరికా ఆస్ట్రేలియా కెనడా యూరోపియన్ దేశాలలో స్థిరపడేలా విద్యనందించేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం శాఖల వారీగా నూతన విసికి శాలువలు పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# వైఎస్ఆర్సీపీ 175/175 స్థానాల్లో విజయం తథ్యం

**- చంద్రగిరి విజయాన్ని తొలి కానుకగా అందిద్దాం - తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



**పాకాల, మేజర్‌న్యూస్:** పాకాల మండలంలో గడప గడపకు మహా పాదయాత్రకు విశేష ఆధరణ రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 175/175 స్థానాల్లో తప్పక విజయం సాధిస్తుందని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సీఎం జగనన్న పార్టీలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి, మెరుగైన పాలన ప్రజలకు చేరువైందన్నారు. చంద్రగిరి విజయాన్ని సీఎం జగన్‌కు తొలి కానుకగా అందిస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం పాకాల మండలం దామల చెరువు పంచాయతీలో గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, సీఎం జగన్ పట్ల ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. ఇంటింటికీ వెళ్లిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. సొంత బిడ్డలా అమ్మా ఎలా ఉన్నారు..! అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ వారితో మమేకమయ్యారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా.. అంటూ అడిగి తెలుసుకున్నారు. పథకాల వివరాలతో కూడిన బుక్లెట్ ను వారికి అందించారు. సంక్షేమ లబ్ధిని వివరించారు. ఆయా గ్రామాలకు చెందిన అభివృద్ధిని తెలియజేశారు. ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అంటూ వాకబు చేశారు. సీఎం జగన్ పాలన, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పట్ల ప్రతి ఇంటా ప్రజలు ప్రశంసల జల్లు కురిపించారు. ఎంపిడివో, తహశీల్దార్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక పాలకులు వెంట నడిచారు. వినతులను అప్పటికప్పుడే పరిష్కరిస్తూ ముందుకు సాగారు. ఎమ్మెల్యేగా తప్పక విజయం సాధిస్తావని మహిళలు, వృద్దులు మోహిత్ రెడ్డిని ఆశీర్వదించారు.

**ఇవీ గ్రామాలు..**

పంచాయతీ పరిధిలో మొరవపల్లి, కాకర్ల వారి పల్లి, మొరవపల్లి మాదిగ వాడ, హరిజన వాడ, బండకాడ పల్లి వడ్డిపల్లి, బండకాడపల్లి, పోలిశెట్టి గారి పల్లి ఎస్టీ కాలనీ, పత్తిపాటి వారి పల్లి, హరిజనవాడ, పోలిశెట్టి గారి పల్లి, హైస్కూల్ గేటు గ్రామాల్లో గడప గడపకు మహా పాదయాత్ర విశేష ప్రజాదరణ నడుమ సాగింది. చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు అడుగడుగునా హారతులు పట్టారు. ఘనంగా సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. టపాకాయల మోత, పూల వర్షం కురిపించారు.

## విద్యుత్ తీగలు చేతికి అందేలా ఉన్నాయి

**- ప్రమాదం పొంచి ఉంది,చర్యలు చేపట్టండి**

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:**
వరదయ్యపాలెం మండలం,కడూరు సచివాలయం పరిధిలోని,కలత్తూరు ఎస్టీ కాలనీ నందు విద్యుత్ తీగలు చేతికి అందేలా, ప్రమాదం పొంచి ఉంది. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ద పెట్టి, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఎస్టీ కాలనీ ప్రజలు కోరుకుంటున్నారు. దీనిపై గురువారం సాయంత్రం వరదయ్యపాలెం మండల విద్యుత్ శాఖా ఏఈ శివప్రసాద్ కు సమాచారం అందించినట్టు తెలిపారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యుత్ స్థంబాలు వేసినట్టు గ్రామస్తులు గుర్తుచేసుకున్నారు. వాటి స్థానంలో కొత్త విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేయాలని ఎస్టీ కాలనీ ప్రజలు తెలిపారు.

# చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం అందించిన అంగన్వాడీ కార్యకర్తలు

**- మన ప్రభుత్వం రాగానే ఆదుకుంటామని భరోసా**



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురం మండల కేంద్రంలో మండలానికి చెందిన అంగనవాడి కార్యకర్తలు, అంగన్వాడి హెల్పర్స్, మినీ అంగన్వాడీ టీచర్స్ శాంతిపురం మండల సచివాలయం ముందు గత కొన్ని రోజుల నుండి ఏపీ అంగన్వాడి వర్కర్స్ మరియు వెల్ఫేర్ యూనియన్ సిఐటియు వారి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నారు. మూడు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా రెండవ రోజు శాంతిపురం లో మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ గతంలో కూడా మీ యొక్క జీతాలను తెలుగుదేశం హయాంలోని పెంచామని,అంగన్వాడీ కార్యకర్తల యొక్క ఆమోద యోగ్యమైన కోరికలను ప్రభుత్వం తక్షణమే తీర్చాలని, చాలీచాలని జీతంతో వారి యొక్క జీవనాల గడుపుతుంటే ప్రభుత్వం నుంచి వచ్చే కనీస సౌకర్యాలను కూడా ఈ ప్రభుత్వం నిలిపివేసిందని అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం మీయొక్క న్యాయమైన కోరికను కూడా తీర్చడం లేదని ఆయన అన్నారు. మన ప్రభుత్వం రాగానే మీ యొక్క న్యాయమైన కోరికలను కచ్చితంగా అమలు చేసి మీకు మంచి జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈసారి కచ్చితంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వస్తుందని మీకు మంచి జరిగేలా చేస్తామని తెలిపారు.

## జెసి శుభం బన్సల్‌ను కలిసిన సునీల్ చక్రవర్తి



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన శుభం బన్సల్ ను రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు ముత్తంశెట్టి సునీల్ చక్రవర్తి కలిశారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి సునీల్ చక్రవర్తి హాజరయ్యారు. సందర్భంగా జెసి శుభం బన్సల్ ను శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిశారు.

## సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరంలో అమలు చేయనున్న సంక్షేమ పథకాలను పండుగ వా తా వ ర ణ ం లో నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, మండల, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్‌లతో నూతన సంవత్సరంలో జనవరి ఫిబ్రవరి మాసంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలను సమర్థవంతంగా మండల స్థాయిలో అమలు చేసేందుకు తీసుకోవలసిన చర్యల పై జిల్లా కలెక్టర్ డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, జెడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డిలతో కలసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ మాట్లాడుతూలి రాష్ట్ర ప్రభుత్వం 2024 జనవరి 01 నుండి వై. యస్. ఆర్ పెన్షన్ కానుకను రూ. 2,750 నుండి రూ. 3,000 లుకు పెంచి అవ్వాతాతలకు అందించనున్నదని, జనవరి 01 నుండి 08వ తేది వరకు పండుగ వాతావరణంలో వై. యస్. ఆర్ పెన్షన్ కానుక కింద కార్యక్రమాలు నిర్వహించాలని, జనవరి 23న వై.యస్.ఆర్ ఆసరా, ఫిబ్రవరి 05న వై.యస్.ఆర్ చేయూత పథకం ప్రారంభించడం జరుగుతుందని, వై.యస్.ఆర్ చేయూత పథకం క్రింద 05 నుండి 14వ తేది వరకు కార్యక్రమాలు చేపట్టాలని, ఈ కార్యక్రమాలను గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు నిర్వహించాలని, ఈ కార్యక్రమాలను విజయవంతం చేసే అంశాల పై అధికారులు మనసు పెట్టి పని చేయాలని, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా వారితో సమన్వయం చేసుకుని వారి షెడ్యూల్ ప్రకారం, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పండుగ వాతావరణంలో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలతో పాటు జనవరి 05 న ద్వైవార్షిక లబ్ధిని అర్హులైన వారికి అందించనున్నారని, జనవరి 09 న జగనన్న తోడు కార్యక్రమాలను కూడా ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమాలకు సంబంధించి అర్హులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టరేట్ నుండి డిఆర్డిఏ, మెప్మా, డ్వామా పిడి లు తులసి, రాధమ్మ, గంగాభవానీ, సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్యలక్ష్మీ, డి ఎల్ డి ఓ రవి కుమార్, జిల్లా యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మరుధు సోదరుల విగ్రహ ఏర్పాటుకు అనుమతి

**- హర్షం వ్యక్తం చేసిన మొధలియార్ సంఘం నాయకులు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమర యోధులు, మొధలియార్ కులస్తులు మరుదు సోదరుల విగ్రహాలను చిత్తూరు నగరంలోని స్థానిక గంజనేని చెరువు వద్ద ఏర్పాటు చేయాలని మొదలియర్ సంఘం నాయకులు స్థానిక ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ను రాష్ట్ర విద్యుత్,గనుల, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిని గత నెలరోజుల క్రితం అభ్యర్థించామని రాష్ట్ర మోధలియర్ సంఘం చైర్మన్ బుల్లెట్ సురేష్ తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం నగరం లోని స్థానిక కట్టు కాలవ వీధి నందు గల బుల్లెట్ సురేష్ నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు,నగర మేయర్ అముద పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ నియోజక వర్గంలో గరిష్ట శాతం లో ఉన్న మోదలియర్ కులస్తులు తమ పూర్వీకులు, స్వాతంత్ర సమర యోధులు, దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన మరుదు సోదరుల విగ్రహాలు నెలకొల్పాలని కోరడం జరిగిందని వారి అభ్యర్థనను రాష్ట్ర విద్యుత్ అటవీ భూగర్భ గనుల శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి పెద్దిరెడ్డి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు పోవడం జరిగిందని ఇందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్య మంత్రి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడంతో అనతికాలంలో ఈ బృహత్తర కార్యక్రమం కు అనుమతి లభించిందని తెలిపారు. అనంతరం రాష్ట్ర మొధలియార్ సంఘం చైర్మన్ బుల్లెట్ సురేష్ మాట్లాడుతూ గతంలో అనేక మార్లు కాంగ్రెస్, తెలుగు దేశం ప్రభుత్వంలో వారి దృష్టికి తీసుకు పోవడం జరిగిందని కాల యపన చేశారే తప్ప తమ అభ్యర్ధన ను లెక్క చేయలేదని ప్రస్తుతం వైకాపా ప్రభుత్వంలో తాము కోరిన ఒక మాసం లోనే తమ కులస్తులు, స్వతంత్ర సమర యోధులు మరుదు సోదరుల విగ్రహాలను నగరం లోని స్థానిక గంగి నేని చెరువు సమీపంలో నెలకొల్పడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం పట్ల రాష్ట్ర మొధలియార్ సంఘం రాష్ట్ర చైర్మన్ బుల్లెట్ సురేష్‌తో పాటు ఆ సంఘం నాయకులు,కులస్తులు హర్షం వ్యక్తం చేశారు.





మరుధు సోదరుల విగ్రహ ఏర్పాటుకు అనుమతి లభించిందని మీడియా సమావేశంలో తెలియజేస్తూ మరుధు సోదరుల విగ్రహ నమూనాను మీడియా ముందు ఉంచిన రాష్ట్ర మొధలియార్ సంఘం రాష్ట్ర చైర్మన్ బుల్లెట్ సురేష్

## శివయ్య సన్నిధిలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ఎస్పీ సింగ్ భగేల్



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థం కొరకు శుక్రవారం ఆలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రి భగెల్ కుటుంబ సభ్యులు. వారికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికిన భాజపా రాష్ట్ర కార్యదర్శి మాజీ ఆలయ పాలక మండలి చైర్మన్ కోలా ఆనంద్ కుమార్, డాక్టర్ చంద్రప్ప తదితర శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక రాహు కేతు పూజలు జరుపుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధానం వద్ద వేద పండితులు ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేక్ వాలా మెలో స్వీట్స్ షాపు ప్రారంభం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులోని డి మార్ట్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన కేక్ వాలా మీలో స్వీట్ షాప్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఆరంభించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ తిరుపతి నగర ప్రజలకు స్వీట్స్ లో పేరుగాంచిన మానస కేక్ వాలా స్వీట్ షాప్, అత్యంత ఆధునీకరించి పున ప్రారంభించడం సంతోషకరమన్నారు. మానస స్వీట్స్ అంటే సుదీర్ఘ చరిత్ర కలిగిందని, నాణ్యతకు రుచికి మారుపేరుగా నిలిచి ప్రజల మన్ననలు పొందిందన్నారు. మానసలో లభించే స్వీట్స్ నాణ్యత రుచి విషయంలో ఎలాంటి రాజీ లేకుండా, పిల్లలకు పెద్దలకు మహిళలకు వృద్ధులకు అందరికీ అవసరమైన ఆహార పదార్థాలు ఇక్కడ లభ్యం అవుతాయన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మానస స్వీట్స్ యజమాని జలంధర్ రెడ్డి, సాయి జంగం రెడ్డి, పలువురు ప్రముఖులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.



# పెనుమూరులో వైకాపా నాయకుల సంబరాలు

**- వైయస్సార్ కుటుంబం ఒకటే**
**- గ్రూపు రాజకీయాలు ...కక్ష రాజకీయాలు మానుకోండి - జగనన్నను... నారాయణస్వామిని కలిసికట్టుగా గెలిపించుకుందాం - మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కామసాని విజయకుమార్ రెడ్డి**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ మరోసారి నారాయణస్వామికి టికెట్టు ఇవ్వడంపై పెనుమూరు మండల వైకాపా నాయకులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. మొదటగా వారు పెనుమూరు సచివాలయం ఆవరణలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు గంగాధర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి నారాయణస్వామికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మండల ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలిపారు. పేదల పక్షపాతిగా ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి జగనన్న సంక్షేమ పథకాల అమలుపై అహర్నిశలు శ్రమిస్తూ పేదవారికి అందిస్తున్న సంక్షేమ పథకాలే నేడు మరోసారి గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా కే నారాయణస్వామిని ఎంపిక చేయటం గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రజల అదృష్టమని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కామసాని విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలో వైయస్సార్ కుటుంబం ఒకటేనని గ్రూపు రాజకీయాలు కక్ష రాజకీయాలు మానుకొని కలిసికట్టుగా కష్టపడి రాబోయే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి గెలిపించుకో వాలంటూ మండలంలోని వైకాపా నాయకులకు ఆయన వినతి కోరారు. అనంతరం ఎంపీటీసీ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోద రెడ్డి మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో 70 ఏళ్ల చరిత్ర తిరగ రాసిన ఏకైక నాయకుడు నారాయణస్వామి అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి సంకల్ప యాత్రలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం పేదల నియోజకవర్గం అని తన నియోజకవర్గాన్ని అభివృద్ధికి సహకరించాలని, అలాగే ఈ నియోజకవర్గాన్ని వైయస్ జగన్మోహన్ రెడ్డి దత్తత తీసుకోవాలంటూ కోరారు. దీంతో నియోజకవర్గంలోని రెండు మండలాల 50 పడకల ఆసుపత్రి అలాగే పలు దేవాలయాలను టిటిడిలో విలీనం, అంటే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అన్నారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్ మాట్లాడుతూ నిజాయితీకి పేరు నారాయణస్వామి అని పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో నారాయణస్వామి వెనకంజు వేయడని ఆయన అన్నారు. దేవతామూర్తులైన రాముడు, కృష్ణుడు, ఎన్నో అవమానాలను, అపవాదాలను పడిన గాని చివరికి వారే గెలిచినట్లు, నారాయణస్వామి పై కక్ష రాజకీయాలతో, బురద చలినా కూడా చివరికి ఆయన నిజాయితీ కి నేడు ఆయనకి మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేయడమే నిజాయితీకి మారుపేరని వారు కొనియాడారు. రాబోవు ఎన్నికల్లో నెల్లూరు నియోజకవర్గంలో 80 వేల పై చిలుక ఓట్ల మెజార్టీతో మన నారాయణస్వామి ని ఎంచుకోవాలంటూ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, వైఎస్ఆర్ యువత అధ్యక్షుడు నవీన్ కుమార్ మాజీ సింగల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, జగన్నాథం రెడ్డి, స్టేట్ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్,లక్ష్మీపతి ,నరసింహారెడ్డి, యతిశ్వర్ నాయుడు, హరికృష్ణ, ఎస్సీ సెల్ దామో , రవి మాదిగ, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మహేష్, ఎంపీటీసీలు ,సర్పంచులు తదితర పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# ఇద్దరు ఇంటి దొంగలు అరెస్టు

## - 60 లక్షల బంగారం, వెండి స్వాధీనం

**తిరుపతి క్రైమ్, మెజర్‌న్యూస్:** చిన్న వయసులోనే చెడు అలవాట్లకు బానిసై ఈజీ మనీ కి అలవాటు పడి ఇంటి తాళాలు పగలగొట్టి బంగారు దొంగలించే ఇద్దరు దొంగలను క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దొంగల వివరాలను జిల్లా ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ...క్రైమ్ ఎస్పి విమల కుమారి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఈ ప్రత్యేక బృందంలో క్రైమ్ డి.ఎస్.పి రవికుమార్, సిఐలు శ్రీనివాసులు, రవీంద్రనాథ్ ప్రవీణ్ కుమార్, ఎస్సై రామస్వామి క్రైమ్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. డి.ఎస్.పి రవికుమార్ కు అందిన రహస్య సమాచారం మేరకు గురువారం చంద్రగిరి మెయిన్ రోడ్డు కాలువ క్రాసు ఫ్లై ఓవర్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా రాత్రి సమయాలలో ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడే ఇంటి దొంగలుగా పోలీసులు గుర్తించారు. తిరుపతి పరిసర ప్రాంత పరిధిలోని సిసిఎస్ లో 4, ఎం ఆర్ పల్లి పోలీస్ స్టేషన్లో 1, అలిపిరి పోలీస్ స్టేషన్లో 1 రేణిగుంట 1, వెస్ట్ పోలీస్ స్టేషన్ 1 మొత్తం 9 కేసులకు సంబంధించిన సత్యసాయి జిల్లా నందిగానపల్లికి చెందిన పసులేటి సాయి, (28), బెంగళూరు కేఆర్ పురంకు చెందిన



ఎం వినోద్ కుమార్ (30) ను అరెస్టు చేసి వారి నుంచి సుమారు రూ.60,90,000 1,266 గ్రాముల బంగారు నగలు, 400 గ్రాముల వెండి ఆభరణములు స్వాదీనం స్వాధీనం చేసుకున్నామ న్నారు. పసుపులేటి సాయి ఇదివరకే జిల్లా పరిధిలో 9 కేసులలో ముద్దాయిగా ఉన్నాడు, రాష్ట్ర వ్యాప్తంగా 45 దొంగతనాలు కేసుల్లో 2022 లో పిడి యాక్ట్ ప్రయోగించి కడప సబ్ జైలులో ఉండి విడుదలై మళ్లీ దొంగతనాలు పునఃప్రారంభించారన్నారు. వీరిలో మొదటి ముద్దాయి పసుపులేటి సాయి తన చిన్నతనం నుంచి చెడు వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో తిరుపతి పరిసర ప్రాంతాలలో పగటి పూట తాళాలు వేసి ఉన్న ఇళ్ల గురించి రెక్కి చేసి ఇంటి తాళంను పగుల కొట్టి ఇళ్ళల్లో వున్న బంగారు ఆభరణములను దొంగిలించి వాటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు తమ విచారణలో తెలిసిందన్నారు. అనంతపురం జిల్లా తనకల్లు (మ%శీ%) కొక్కంటి క్రాస్ కు చెందిన పసుపులేటి సాయి తన 17వ ఏటా నుండే నేరాలకు అలవాటుపడి పలుమార్లు జువనైల్ హోంకు వెళ్లాడు. తన మేనమామ తిరుపతి రైల్వే కాలనీలో ఉండిన కారణంగా వారి వద్దవుంటూ సుమారు 10 సంవత్సరాలుగా తిరుపతిలో దొంగతనాలకు పాల్పడుతున్నాడుఅని తెలిపారు. 2023లో తిరుపతిలోని ఎన్జీవో కాలనీ, ఇర్ల నగర్, యాదవ కాలనీ భవాని నగర్ విజయపురం త్యాగరాజు నగర్ తిరుచానూరు రేణిగుంట, పేరూరులోని హరిపురం కాలనీలో దొంగతనం చేసిన కేసుల్లో అరెస్టు చేసి బంగారు వెండి నగలు స్వాధీనం పరచుకోవడ మైందని తెలియజేశారు. ఈ కేసులు చేదించి దొంగలను పట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభను కనపరచిన జిల్లా క్రైమ్ అదనపు ఎస్పి విమలా కుమారి, క్రైమ్ డిఎస్పి రవి కుమార్, సిసిఎస్ సిఐలు రవీంద్ర నాథ్, శ్రీనివాసులు, వెంకటేశులు, ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు రామ స్వామి, సుబాన్ నాయక్, క్రైమ్ పార్టీ సిబ్బంది గోపి కృష్ణ, బసవ రాజు రమేష్, వాసుదేవరావు, సురేశ్ రెడ్డి, మోహన్, ప్రసాద్, నాగరాజు శెట్టి, యుగంధర్, గిరి, రెడ్డి ప్రసాద్ లను జిల్లా ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి ప్రశంస పత్రాలు రివార్డులను అందించి అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ క్రైమ్ విమల కుమారి, సిసిఎస్ డిఎస్పి రవికుమార్, సిఐలు రవీంద్రనాథ్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్ కుమార్, ఎస్సైలు సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆప్ ప్రజా చైతన్య యాత్రకు విశేష స్పందన

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



ఆమ్ ఆద్మీ పార్టీ సామాన్యుడు శంఖారావం ప్రజా చైతన్య యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సామాన్యుడు శంఖారావం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా శుక్రవారం అసెంబ్లీ కన్వీనర్ బొంతాల రాజేష్ రాయల్ ఆధ్వర్యంలో నాలుగు రోజు మూడో డివిజన్ పరిధిలోని రేణిగుంట రోడ్డు పోస్టల్ కాలనీ, జయశంకర్ నగర్, జయ నగర్ ప్రాంతాల్లో పర్యటించి సామాన్య శంఖారావం యాత్ర గురించి ప్రజలకు తెలియజేశారు. ముందుగా రేణిగుంట రోడ్డు అంకుర హాస్పిటల్ నుండి విద్యార్థి విభాగం (సి.వై.ఎస్.ఎస్.)రాష్ట్ర అధ్యక్షులు కందనూరు జగదీష్ సామాన్యుడు శంఖారావం యాత్రను జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచలపతి, జిల్లా అధ్యక్షులు పార్లమెంట్ కోఆర్డినేటర్ నీరు గట్టు నగేష్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల వద్దకు పార్టీ సిద్ధాంతాలను శంఖారావం ప్రజా చైతన్య యాత్ర ద్వారా చేరువవుతాన్నదని తెలిపారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పాలన తిరుపతి ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా పార్టీలోకి పలువురు సభ్యులను ఆహ్వానించారు. ప్రతి గడపకు వెళ్లి పార్టీ సిద్ధాంతాలను తెలియపరచి ఆప్యాయంగా పలకరించి రానున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు చీపురు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అహ్మద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు సుభాష్ వర్మ, వంశీ, విష్ణు పాల్గొన్నారు.

## నటుడు విజయ్ కాంత్ కి రంగస్థలి నివాళి

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



న ట ు డ ు , రాజకీయ నాయకుడు కెప్టెన్ విజయ్ కాంత్ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విజయ్ కాంత్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ శుక్రవారం తిరుపతిలోని రాయలసీమ రంగస్థలి కళాకారులు ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గూండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ కెప్టెన్ విజయ్ కాంత్ అనేక తమిళ సినిమాల్లో హీరోగా, సహాయ నటుడుగా నటించారన్నారు. తెలుగులో కూడా పలు చిత్రాల్లో ఆయన నటించడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి తమిళనాడు రాజకీయంగా కూడా ప్రజలకు దగ్గరయ్యారని, అలాంటి వ్యక్తి మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కేఎన్ రాజ, సభ్యులు విద్వాన్, కస్పా పద్మనాభం, ఆది గురుస్వామి, సిద్దేంద్ర శర్మ, కోటేశ్వరరావు, తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, పాటిబండ మురళి, రాధాకృష్ణారెడ్డి, భాష కన్నప్ప గారి కేశవరెడ్డి, మిమిక్రీ కింగ్ శాంబోలా హరినాథ్ పాల్గొన్నారు.

## ఎంపీ టికెట్ మా కుటుంబానికి కేటాయించండి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



చిత్తూరు ఎంపీ టికెట్ మా కుటుంబంలో నాకు లేదా మా అమ్మ డాక్టర్ వ ా ద ు ి వ ి ఽ కేటాయించాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును చిత్తూరు మాజీ ఎం.పీ దివంగత డా?నారమల్లి శివప్రసాద్ మనవడు కేతన్ శివ ప్రీతమ్ కోరారు. కుప్పం పర్యటనకు విచ్చేసిన చంద్రబాబును ఆయన మర్యాదపూర్వక కలిసి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై మాట్లాడి త్వరలో పిలుస్తానని బాబు భరోసా ఇచ్చారు.

## పరంఫేవర్స్ రోడ్డు పనులను పరిశీలించిన కమిషనర్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** రహదారుల నిర్మాణంలో నూతన టెక్నాలజితో నిర్మిస్తున్న పరంఫేవర్స్ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కమిషనర్ హరిత పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ నవోదయ కాలనీలో 330 మీటర్ల పొడవుతో ఆధునిక నూతన టెక్నాలజీతో రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు.



పరంఫేవర్స్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ రోడ్డుపై వర్షం నీరు కూడా నిలబడదని, మొత్తం నీరు రోడ్డులో ఇంకిపోవడంతో సమీపా ప్రాంతాల్లో భూగర్భ జలాలు నిల్వ వుండేందుకు ఎక్కువ అవకాశం వుందన్నారు. ఈ నూతన టెక్నాలజీతో నిర్మిస్తున్న రోడ్డు వలన పూర్తి ప్రయోజనం కలిగితే, మరిన్ని పరంఫేవర్స్ రహదారుల నిర్మాణాలు చేపడుతామన్నారు. నగరపాలక సంస్థ మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈ సంజీవ్ కుమార్ కి ఆదేశాలిస్తూ మరో పది రోజుల్లోపు రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు.

## మహిళా సాధికారతనే దేశాభివృద్ధి

**- ఉన్నత విద్యా మండలి డిప్యూటీ చైర్పర్సన్ ఆచార్య ఉమామహేశ్వరి**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** మహిళా సాధికారత ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి డిప్యూటీ చైర్పర్సన్ ఆచార్య పి.ఉమామహేశ్వరి దేవి అన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఉమెన్ స్టడీస్, న్యాయవిభాగం, నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్ సంయుక్త ఆధ్వర్యంలో ఒక్కరోజు జాతీయ సదస్సును శుక్రవారం సావేరి అతిథిగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె



ముఖ్య అతిథిగా వర్చువల్ పద్ధతిలో హాజరై మాట్లాడారు. మహిళా సాధికారత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెట్టాయని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం మహిళల సంరక్షణ కోసం జననీ సురక్ష యోజన, బంగారు తల్లి వంటి పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ సాధించాలంటే మహిళల అక్షరాస్య శాతం, ఉద్యోగిత శాతం కూడా పెరగాలన్నారు. వర్సిటీ విసి ఆచార్య డి. భారతి మాట్లాడుతూ మహిళలు కుటుంబంలో ప్రధాన పాత్ర పోషిస్తారని, కుటుంబానికి వెన్నెముక లా నిలబడతారన్నారు. మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించి ఆర్థిక అంశాల పైన కూడా దృష్టి సారించాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ రజిని మాట్లాడుతూ మహిళలు కుటుంబ, ఉద్యోగ భారంతో సకాలంలో సరైన న్యూట్రిషన్స్ కలిగిన ఆహారాన్ని తీసుకోవడం లేదని అవగాహనతో మహిళలు వాటిని అధిగమించాలని సూచించారు. మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మైసూర్ విశ్వవిద్యాలయం ఆర్థిక శాస్త్ర విభాగమాచార్యులు ఇందిరా మాట్లాడుతూ మహిళ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తేనే దేశం కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుందిన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య కే అనురాధ, సదస్సు కన్వీనర్లు డాక్టర్ నీరజ, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, డాక్టర్ శ్రీరజిని, ఆచార్య ఆచార్య సుజాతమ్మ, ఆచార్య శారద, ఆచార్య సావిత్రి, ఆచార్య సీతాకుమారి, ఆచార్య ఆముదవల్లి, ఆచార్య నిర్మల, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ ఎస్పీగా పి.శ్రీనివాస్

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:**



ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్ఎస్ఎ ఎస్టీఎఫ్) ఎస్పీగా పి.శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కాకినాడ అదనపు ఎస్పీగా పని చేస్తూ ఎస్పీగా పదోన్నత పొంది టాస్క్ పోర్సు ఎస్పీగా తిరుపతికి విచ్చేశారు. ఎస్పీ మాట్లాడుతూ శేషాచలం అడవుల్లోని ఎర్రచందనం సంపదను స్మగ్లర్లు కొల్లగొట్టకుండా ఉండేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. టాస్క్ ఫోర్సు అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని ఎర్రచందనం కాపాడుతామన్నారు. కూంబింగ్ ఆపరేషన్లు పెంచి, సాంకేతికతను ఉపయోగించుకుంటామని తెలిపారు. ఇంటర్ స్టేట్ ఆపరేషన్లు, ఇతర శాఖల సహకారంతో సమర్ధవంతంగా విధులు చేపడుతామన్నారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డీఎస్పీలు మురళీధర్, చెంచుబాబు, రిజర్వు ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, సీఐలు శ్రీనివాసులు, సురేష్ కుమార్, ఎసీఎఫ్ జె.శ్రీనివాస్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

## పలమనేరులో వాలంటీర్ల సమ్మె

**కమిషనర్‌కు డిమాండ్లతో కూడిన వినతి**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ పరిధిలోని వాలంటీర్లు తమ న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్‌లకు కనీసం వేతనం రోజుకు రూ.600/- లు ఇవ్వాలని, వాలంటీర్లలో పనిచేస్తున్న వారిలో ఇంటర్మీడియట్, డిగ్రీ, పి.జి., ఎంఎ చేసిన వాళ్ళు కూడా ఉన్నారని చాలని గౌరవ వేతనంతో కుటుంబ పోషణ కష్టంగా ఉందన్నారు. వాలంటీర్స్ స్వచ్ఛంద సేవకు కాకుండా ఎ.పి.సి.ఒ.ఎస్.లో ఉన్న అవుట్సోర్స్ లేదా కాంట్రాక్ట్ ఉద్యోగులు వలే మమ్ముల్ని గుర్తించి మాకు కూడా ఉద్యోగ భద్రత కల్పించి, వేతనాలు పెంచాలని కోరారు .అలాగే వాలంటీర్ వ్యవస్థ ఎప్పటిలాగే కేవలం గ్రామ వార్డు సచివాలయానికి మరియు ప్రజలకు మధ్య వారధిగానే పనిచేయాలన్నారు. సచివాలయం వాలంటీర్లు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీరాముని పవిత్ర అక్షంతలు గ్రామాలకు పంపిణీ

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం బౌండ్ వీధి బౌండ్ వీధి వెలసిన శ్రీ హనుమాన్ సమేత కోదండ రామాలయం నందు అయోధ్య శ్రీరాముని పవిత్ర అక్షంతలు పంపిణీ కార్యక్రమము నిర్వహించబడినది. భారతదేశం మొత్తం మీద ఈ పవిత్ర అక్షంతల పంపిణీ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహింప బడుచున్నది. అయోధ్య నుండి ఈ పవిత్ర అక్షింతలను రాష్ట్రాలకు, రాష్ట్రాల నుండి జిల్లాలకు జిల్లాల నుండి మండలాలకు, మండలాల నుంచి పంచాయతీలకు, పంచాయతీల నుండి గ్రామాలకు, గ్రామాల నుండి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి, ప్రతి కుటుంబానికి చేరువిధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.



2024 జనవరి 22వ తేదీన అయోధ్యనందు శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట నిర్వహింపబడును. ఈ సందర్భంగా 2024 జనవరి 22న ప్రతి ఒక్కరూ ఈ అక్షింతలను తమ తమ గృహములలో పూజలను ఆచరించి, ఆ పవిత్ర అక్షింతలను శిరస్సు పైన ధరించి మరికొన్ని అక్షింతలను భద్ర పరిచి, అన్ని శుభకార్యములకు ఈ అక్షంతలను ఉపయోగించే విధంగా చేయుటయే ప్రధాన లక్ష్యం. తద్వారా ప్రతి ఒక్కరు రామ కార్యం చేసిన వారు అవుతారు. కావున వీలైనంత ఎక్కువమందికి ఈ విషయాన్ని చేరవేసి శ్రీరాముని కృపకు పాత్రులు కాగలరని తెలియజేయుచున్నాము. ఈ కార్యక్రమమునకు బిజెపి మండల అధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, పురుషోత్తం రాజు, రోహిత్, పాపయ్య, జయ చంద్ర రాజు, చంద్రశేఖర్ రాజు, కండ కార్యవాహ రోశయ్య మరియు ప్రత్యేకంగా శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటీ సభ్యులు లోకనాథరెడ్డి, భార్గవ్, శ్రీధర్,కృష్ణవేణి బాలకృష్ణారెడ్డి మరియు రామ భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి టికెట్టు రావడం పట్ల వైసీపీ సంబరాలు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్ :** డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పేరును అధిష్టానం ఖరారు చేసిందని వెదురుకుప్పం మండలంలోని వైసీపీ నాయకులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రమైన వెదురుకుప్పంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అదేవిధంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో పెద్ద ఎత్తున టపాకాయలు కాల్చి వైసీపీకి అనుకూలంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు కామసాని పద్మనాభరెడ్డి, జడ్పిటిసి చలం పాలెం సుకుమార్, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బండి గోవర్ధన్ రెడ్డి, బట్టే సుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శి హేమ సుందర్ రెడ్డి, వైసీపీ నాయకులు రామయ్య, గోవిందు, గోవిందయ్య, నక్కా బాబు, హేమ శేఖర్ రెడ్డి, విజయాల రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ 18 రోజుకు చేరుకుంది. నిరసనలో భాగంగా కాళ్లకు నల్ల దుస్తులు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీసం వేతనం 26,000 ఇవ్వాలి, పాదయాత్రలు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి, సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా వేతనం ఇవ్వాలి, అంగన్వాడి కేంద్రాలను తాళాలు పగలగొట్టి వాలంటీర్లు సచివాలయ సిబ్బంది విధులు నిర్వహించడం దారుణం ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా ప్రతినిధులు గృహాలను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మమత, వల్లి, ఉమా, రాణి, యువరాణి మంజుల సుధారాణి లక్ష్మి చెంచులక్ష్మి రెడ్డమ్మ, ఎస్ఆర్ పురం, వెదురుకుప్పం కార్వేటినగరం, మండల అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు తిరుపతి చెందిన మునిరత్నం 27 వర్ధంతి సందర్భంగా అతని భార్య భారతి అతని కుమారులు కిషోర్ యాదవ్ మధు యాదవ్ కుమార్తె పద్మ విష్ణు మోహన్ శైలజ గంగాభవాని మనవరాలు ముక్త శ్రీ ధీరజ్ దీక్షిత్ యాదవ్ దయాసాగర్ హేమ కృతిక తేజస్ భరత్ వీరు రాస్ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదానం పండ్లు స్వీటు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: ఎస్సై



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని వెదురుకుప్పం ఎస్సై రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం వెదురుకుప్పం పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లకు ఎస్పీ ఆదేశాల మేరకుఅవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను పాటించాలని, వాహనాలకు సరైన రికార్డులు ఉంచుకొని నడపాలని డ్రైవర్లకు సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆటోలో ఎక్కి ప్రయాణిస్తే అటువంటి వ్యక్తులను గుర్తించి పోలీసులకు సమాచారాన్ని చేరవేయాలని డ్రైవర్లకు తెలియజేశారు. సీటింగ్ కెపాసిటీ అనుసరించి ప్రయాణికులను ఎక్కించుకొని, వెళ్లాలని ఆయన తెలిపారు.

## నీతి నిజాయితీకి నిలువుటద్దం నారాయణస్వామి: ఎంపీపీ లతా బాలాజీ



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** నీతి నిజాయితీకి నిలువుటద్దంగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి నిలిచిపోయారు. దీనికి నిదర్శనం ముచ్చటగా మూడోసారి అటు కాంగ్రెస్ పార్టీలోనూ, ఇటు వైసిపి పార్టీలోనూ ముచ్చటగా మూడు పర్యాయాలు టికెట్టును సాధించడం. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నారాయణస్వామి పై ఉన్న నమ్మకంతో సత్యవేడు నియోజకవర్గంలో రెండు పర్యాయములు ఓటమి చెందినప్పటికీ నిరాశ చెందకుండ తిరిగి మూడో పర్యాయం కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇప్పించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ లో2014, 2019 ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి నారాయణస్వామి పై నమ్మకం తో వైసీపీ పార్టీ టికెట్ ఇచ్చి నమ్మకాన్ని ఎన్నికలకు గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి పలువురు పార్టీ టికెట్ను ఆశించినప్పటికీ మూడో పర్యాయం తండ్రి బాటలో తనయుడు పయనించి నారాయణస్వామికి పార్టీ టికెట్ను ఇవ్వడం నియోజకవర్గంలోని పలువురు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ, సింగిల్ విండో అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, శేషాద్రి మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## కొత్తపెన్షన్ల పంపిణీ పై అవగాహన కార్యక్రమం

**చౌడేపల్లి(మేజర్ న్యూస్) :** మండలం లోని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు,సర్పంచులకు.వెల్ఫేర్ అసిస్టెంట్లకు,,యం.పి.టి.సి లకు,కన్వీనర్లకు వాలంటీర్లకు కొత్త పెన్షన్లు మరియు కొత్తపెన్షన్ల పంపిణీ అవగాహన శిక్షణా కార్యక్రమం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం లో నిర్వహిస్తారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్ తెలిపారు. అందులో భాగంగా దుర్గసముద్రం,ఏ.కొత్తకోట,చారాల,చౌడేపల్లి,గడ్డం వారిపల్లి,పరికి దొన గ్రామపంచాయతీలు రేపు ఉదయం 11గంటల నుండి మద్యాహ్నం 1 గంటవరకు కాటిపేరి,దిగువపల్లి,కాగతి, ఆమినిగుంట ,కొండామర్రి,పుదిపట్ల,29 ఎ.చింతమాకుల పల్లి,వెంగళపల్లి వారికి మద్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## రామచంద్రా నోరు జాగ్రత్త!స్థాయికి మించి మాట్లాడుచున్నావ్



**చౌడేపల్లి(మేజర్ న్యూస్) :** రామచంద్రా యాదవ్ మొదట వార్డుమెంబర్ గా గెలవలేని వ్యక్తి మంత్రిని విమర్శించడమా ?నీదగ్గర వేలకోట్లు ఉండవచ్చును.ఐతే నువ్వు ఎలా సంపాదించావో ప్రజలకు చెప్పు,అంతేగాని ప్రాజెక్టులలో అవినీతి జరిగిందని,పెద్దిరెడ్డి పిరికిపంద అని అన్నావనుకో నోరు జాగ్రత్త నీ స్థాయికి మించి మాట్లాడుతున్నావ్! ,మేము గత కొన్ని సంవత్సరాల నుండి కాంట్రాక్టర్లుగా ఉన్నాము.టెండర్ ద్వారా మాకు ప్రాజెక్టులు వచ్చాయి.అంతేగాని నువ్వు ఎలా పడితే అలా మాట్లాడితే ఊరుకోం,పుంగనూరు ప్రజలే నీకు బుద్దిచెప్తారు జాగ్రత్త అంటూ నేడు చౌడేపల్లి కి విచ్చేసిన వై.కా.పా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు.ఈ కార్యక్ర లో యం.పి.పి గాజుల రామ్మూర్తి,జడ్పిటిసి దామోదర్ రాజు,వైస్ యం.పి.పి సుధాకర్ రెడ్డి,దృశ్యకళా డైరెక్టర్.వై.కా.పా చౌడేపల్లి అధ్యక్షులు కూరపర్తి అంజిబాబు.సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రా రెడ్డి,ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ కళ్యాణ్ భరత్,ఎం.పి.టి.సి శ్రీరాములు,సోమల మల్లికార్జున రెడ్డి, ,సోషియల్ మీడియా కో–ఆర్డినేటర్ జయచంద్ర.వైకాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం

**- ఎంపీకి ధన్యవాదములు తెలిపిన బీసీ కాలనీ వాసులు**





**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం మండలం,పాండూరు సచివాలయం పరిధిలోని, బీసీ కాలనీ(ముత్తరాశి పాలెం) నందు మండల వైవీపీ కన్వినర్ ఎన్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణంను చేపట్టారు.తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నిధులతో 200 మీటర్లు పొడవు,10 లక్షలు రూపాయలు వెచ్చించి,ఎన్నో సంవత్సరాలనుండి ఎదురు చూస్తున్న సీసీ రోడ్డు వేసి పరిష్కారం చూపారు.ఈ సందర్భంగా పాండూరు బీసీ కాలనీ వాసులు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, తిరుపతి ఎంపీ ఎం గురుమూర్తికి,స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు, స్థానిక మండల నాయకులకు ధన్యవాదములు తెలిపారు.

## గోపిశెట్టిపల్లి సర్పంచ్ "కరుణ శ్రీ" కి అరుదైన అవకాశం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం గోపిశెట్టిపల్లి పంచాయతీ సర్పంచ్ కరుణిశ్రీ కంటిపులికి అరుదైన గౌరవం దక్కింది. ఆంధ్రప్రదేశ్ నుంచి పి హెచ్ ఆర్ డి ఐ, నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్ లో షి ఇస్ ఎ చేంజ్ మేకర్ అనే ప్రోగ్రాం కింద శిక్షణకు ఎంపిక అయినట్లు శ్రీకాళహస్తి లోని ప్రభుత్వ ఈ టి సి సెంటర్. ఏవో శివశంకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు,రాష్ట్రంలో ఆమెతో పాటు మరో ఇద్దరు సర్పంచులు ఇద్దరు వార్డ్ మెంబర్లు ఎంపిక అయ్యారు. మహిళల రాజకీయ ఎదుగుదల, మహిళా సాధికారతలో భాగంగా "సీజే చేంజ్ మేకర్గ" ట్రైనింగ్ ప్రోగ్రాంలో కోసం మూడు ప్రాంతాల నుంచి ముగ్గురు మహిళలు ఎంపికయ్యారు. అందులో భాగంగా విశాఖపట్నం గుంటూరు, చిత్తూరు జిల్లా నుంచి ముగ్గురు సర్పంచులను ఇద్దరు వార్డు మెంబర్లకు అవకాశం కల్పించారు. వీరికి ఢిల్లీలో శిక్షణ ఇస్తారు.

## బావిలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రపురం మండలం, సి రామాపురం సమీపాన శ్రీ బ్రహ్మర్షి గురూజీ ఆశ్రమం కు ఎదురుగా ఉన్న వ్యవసాయ బావిలో పడి ఒక యువకుడు మృతి చెందినట్లు సమాచారం. స్థానికులు బావిలోని మృతదేహాన్ని గుర్తించి ఆర్సిపురం ఎస్సై గిరిబాబుకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆర్‌సి పురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృదేహాన్ని బావిలో నుండి వెలికి తీశారు. గుర్తు తెలియని వ్యక్తి మృతి అనుమానాలుస్పదంగా ఉందని స్థానికులు అంటున్నారు. ఎస్సై గిరిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.కావున మృతుడి వివరాలు తెలిస్తే ఎస్ఐ గిరిబాబు 9440796731 తెలియజేయగలరని పోలీసులు కోరుతున్నారు.

## నూతన సంవత్సరానికి కైగల్ ముస్తాబు

**- పర్యాటకుల కోసం విస్తృత ఏర్పాట్లు**
**- ఆకట్టుకొంటున్న కైగల్ వాటర్ పాల్స్ లోకేషన్స్**
**- శివలింగంపై పడుతున్న జలాలు దర్శనం కోసం కైగల్ బాట పట్టండి**

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** బైరెడ్డిపల్లి టూ వీకోట మండలానికి వెళ్లే జాతీయ రహదారిలో కైగల్ జలపాతం కలదు. నూతన సంవత్సరం వస్తున్న తరుణంలో కైగల్ జలపాతం వద్ద భారీ ఏర్పాట్లు చేస్తున్న తరుణం చోటుచేసుకుంది. జనవరి 1 వ తేదీ జలపాతాన్ని వీక్షించడానికి వచ్చే పర్యాటకులకు బహు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. గతంలో వాహనాలు జలపాతం వద్దకు వెళ్లాలంటే రహదారి విస్తరణ సౌకర్యం అస్తవ్యస్తంగా ఉండేది, కానీ ఆ సమస్యను అధికమించేందుకు వాహన వేలం దారులు చక్కదిద్దారు. ఇప్పుడు వాహనాలు జలపాతం వద్దకే వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. నూతన సంవత్సరంలో చిన్నారులు ఎంజాయ్ చేయడానికి ప్రభుత్వమే ఆట స్థలం ఏర్పాటు చేసి తగిన వస్తువులను సిద్ధం చేయడం జరిగింది.ఈ మధ్య కాలం కురిసిన అకాల వర్షానికి పడమటి జలాలు కైగల్ కు చేరుకొని లింగంపై జలాలు దర్శనం అద్భుతంగా నెలకొన్నది. చిత్తూరు జిల్లాలోనే పర్యాటక ప్రాంతంగా పేరుగాంచిన కైగల్ జలపాతం బాట పట్టి నెలకొన్న ప్రకృతి సౌందర్యాలను వీక్షించండి.

## కోవిడ్ లక్షణాలపై అప్రమత్తంగా ఉండాలి

**-తప్పనిసరిగా మాస్క్ వాడాలి: డాక్టర్ రవి రాజు**




**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**
కోవిడ్ లక్షణాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. శుక్రవారం సామాజిక ఆరోగ్యకేంద్రంలో ఆవరణంలో ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో పల్సాక్సిమీటర్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రవిరాజు మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడినవారు, కిడ్నీ,షుగర్, బీపీ, ఆస్మ, ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్న వారు కరోనా మహమ్మారిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికే పక్కరాష్ట్రాల్లో కరోనా కేసులు నమోదు అవుతూ మరణాలు జరుగుతున్నాయని అన్నారు. కరోనా లక్ష్షణాలు జలుబు, దగ్గు, జ్వరం ఉన్న ప్రతి ఒక్కరూ మాసు తప్పనిసరిగా దరించాలని సూచించారు. వీటి వల్ల ఇతరలకు వ్యాపించకుండా ఉంటుందన్నారు. శుభకార్యాల్లో పాల్గొనే వారు మాస్క్ ధరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కరోనా-లక్షణాలు ఉన్న వారు వెంటనే ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రథమ చికిత్స చేసుకోవాలని తెలిపారు. మాస్కులు దరించిన వారు మాస్క్ ను చేతులతో తాకకుండా ఉండాలని, కరోనా ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వ ఆస్పత్రులు ఆక్సిజన్లతో పాటు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. అనంతరం ఆస్పత్రికి పల్సాక్సిమీటర్లను వితరణ చేశారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా రూ.25 లక్షలు విలువ జేసే పల్సాక్స్ మీటర్లను వితరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయవర్మ, మండల కన్వీనర్ శేఖర్రాజు, జేసీఎఎస్ కన్వీనర్ పురంధర్, కోఆప్షన్మెంబర్ పట్నం ప్రభాకరరెడ్డి, శేషాద్రి. డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ గోపినాధ్, డాక్టర్ మురళీ, యూసాఫ్. పలువురు వైద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# సంక్షేమ సారథి వెంటే.. మేమంతా

**చంద్రగిరి, మేజర్‌న్యూస్ :** "మేమంతా.. సంక్షేమ సారథి జగనన్న వెంటే ఉంటామని, మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చూడటమే తమ లక్ష్యం అంటూ పల్లె జనం బహిరంగంగా ప్రకటించారు." చంద్రగిరి మండలం కొటాల పంచాయతీ పుల్లయ్య గారి పల్లి, బందార్లపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి శుక్రవారం నిర్వహించారు. ప్రతి గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం పలికిన మహిళలు తమ గ్రామానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ క్రమం తప్పకుండా వస్తున్నాయా లేదా అన్న ప్రశ్నకు వాలంటీర్లు బాగానే పనిచేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలతో అద్భుతమైన పాలన అందిస్తూ జన హృదయ నేతగా జగనన్న సుస్థిర స్థానం పొందారని అక్కడి ప్రజలు స్పష్టం చేశారు.

**గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు :** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముందు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆయా గ్రామాల్లో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆరు బయట, రచ్చబండలపై సేద తీరుతున్న వృద్ధులు, చిన్నారులను



ఆప్యాయంగా పలుకరిస్తూ వారి బాగోగులు తెలుసుకోవడం పట్ల స్థానిక ప్రజల నుంచి హర్షిత్ రెడ్డికి విశేష స్పందన లభించింది. లబ్ది దారులకు సంక్షేమ జాబితాను అందించారు. పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రతి గుమ్మంలో వివరిస్తూ అభివృద్ధి, సంక్షేమం యధా విధిగా కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో తన అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడీ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించండి

**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దడాల సుబ్బరావు**



**పలమనేరు, మేజర్‌న్యూస్:**
అంగన్వాడీ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దడాల సుబ్బరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడీ వర్కర్లు తమ న్యాయమైన సమస్యల సాధన కోసం 18 రోజులగా చేస్తున్న సమ్మె కు వ్యవసాయ కార్మిక సంఘం తరుపున మద్దతు తెలిపి ర్యాలీలో పాల్గున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రస్తుతం చేస్తున్న ప్రభుత్వం మేలుకొని తమ డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీలకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు మాత్రమే అడుగుతున్నాము తప్ప గొంతెమ్మ కోరికలు కోరలేదన్నారు.నాటి నుండి నేటి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిభారాలు మోపిన భరించుకొని ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేస్తున్నప్పటికీ తమ పైన కనికరం లేకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తమ న్యాయమైన డిమాండ్ల కనీస వేతనం, గ్రాట్యూటీ, మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా, రిటైర్మెంట్ బెనిఫిట్ వర్కర్‌కు రెండు లక్షలు, హెల్పర్‌కు లక్ష రూపాయలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు గిరిధర్ గుప్త, ఓబుల్ రాజు, ఈశ్వర్,మద్దెల సుబ్రహ్మణ్యం, ఐ ఎఫ్ టి యు రాధా వెంకటప్ప రత్న, ప్రగతిశీల మునిరత్నం, సిఐటియు, ఐఎఫ్‌టి యు, ఏఐటీయూసీ, సమరశీల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, విఆర్ జ్యోతి. శాంతి, భారతి. సరస్వతి వెంకటరత్న, అనసూయ, లత,ధనమ్మ, సుబ్బమ్మ, సరస్వతి, సుజాత వెంకటరత్న శకుంతల నాగభూషణ లక్ష్మిలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీలో చేరిన టిడిపి సానుభూతిపరులు

**- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



**పాకాల, మేజర్‌న్యూస్:**
పాకాల మండలం దామలచెరువు పంచాయతీ పరిధిలో టిడిపి సానుభూతి పరులు వైఎస్ఆర్సీపీ కండువాలు కప్పుకున్నారు. వత్తిపాటివారివల్లి హరిజనవాడ ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. శుక్రవారం గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా తమ గ్రామానికి విచ్చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. 20 కుటుంబాలకు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామంటూ భరోసా కల్పించారు. ఇంతకాలం హక్కులను హరించే విధంగా పత్తిపాటివారిపల్లికి చెందిన అగ్రకులాల వారు వ్యవహరించారని వైఎస్ఆర్సీపీ లో చేరిన వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనేక రకాలుగా తమను ఇబ్బందులను గురిచేశారని వాపోయారు. పేదలకు అండగా నిలిచే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తమకు అన్ని విధాలా అండగా నిలుస్తారని తెలిపారు. మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఎంపీటీసీ గౌతమి వినాయక సమక్షంలో వైఎస్ఆర్సీపీలో చేరిన వారిలో బాబు ప్రసాద్, అనిల్ కుమార్, శ్రీకాంత్, వెంకయ్య, గోపాలయ్య, శివకుమార్, భానుప్రకాష్, రమేష్, బండ్ల ప్రసాద్, హరిబాబు, అంకయ్య, కవిత, భారతి, అనసూయ, బేబీ రెడ్డమ్మ, లావణ్య తదితరులు ఉన్నారు.

## కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో యంగ్ రామానుజన్ మ్యాథమెటిక్స్ ఫెస్ట్ - 2K23

**కుప్పం, మేజర్ న్యూస్:** జాతీయ గణితశాస్త్ర దినోత్సవం లో భాగంగా కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో ఘనంగా యంగ్ రామానుజన్ మ్యాథమెటిక్స్ ఫెస్ట్ - 2K23 అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా .ఎన్. సునీల్ రాజ్ , ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ తన అపారమైన గణిత పరిజ్ఞానంతో భారతీయ ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పిన గణితశాస్త్ర పితామహుడు శ్రీ శ్రీనివాసరామానుజన్ అని తెలిపారు . విద్యార్థులు శ్రీనివాసరామానుజన్ గారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు , గణితములో తన పరిశోధనలతో శ్రీనివాసరామానుజన్ విద్యార్థుల లో స్ఫూర్తిని నింపారని తెలిపారు. ఈ యంగ్ రామానుజన్ మ్యాథమెటిక్స్ ఫెస్ట్ - 2K23 జరుపుకోవడం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం గణితశాస్త్రం ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం మరియు దానితో పాటూ గణితశాస్త్రం పట్ల విద్యార్థులలో సానుకూల దృక్పధాన్ని పెంపొందించడం అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా . ఎస్ .సుధాకరబాబు, వైస్ ప్రిన్సిపాల్ డా .భాస్కరన్ , ఆర్ బి డైరెక్టర్ డాకోదండరామయ్య , హ్యూమానిటీస్ సైన్సెస్ విభాగాధిపతి మాధవన్ ,వివిధ విభాగాధిపతులు , అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు .

## "చెవిరెడ్డి" ఇలాకాలో... గంజాయి బ్యాచ్ తడాఖా..

**- పెంచి పోషిస్తున్న పాలకులు...**
**- గత 50 ఏళ్ల చరిత్రలో ఇటువంటి పాలన, పరిపాలన చూడలేదు...**
**- విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుంది...**
**- మత్తుకు బానిసలు కాకుండా చూడండి...**
**- టీడీపీ మహిళా నేత "పులివర్తి సుధారెడ్డి" కి స్థానికులు వినతి..**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం, చంద్రగిరి పట్టణంలో శుక్రవారం ఇంటి ఇంటికి చంద్రగిరి పట్టణం, జమండ్ల వీధిలో "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డికి టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. పులివర్తి సుధారెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. చంద్రగిరి పట్టణంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇలాకాలో గంజాయికి అడ్డగా మారిందని, విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందని, యుక్త వయసులో



విద్యాబుద్ధులు నేర్చుకుని, ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించి కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు చస్తారనుకుంటే... షాపుల పై దాడి, ధ్వంసం చేయడం, రోడ్డుపై కొట్టుకోవడం వంటి పనులు చేస్తున్నారని తల్లిదండ్రులు, స్థానికులు పులివర్తి సుధారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నా గౌరీ హాస్పటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం



**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** పుత్తూరు రూరల్ ప్రాంతమైన వేపగుంట సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్న గౌరీ హాస్పిటల్ సహకారంతో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు శుక్రవారం మండలం దిగువ కనకంపాలెంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామస్తులకు ఉచితంగా మందులను అందజేశారు ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన డాక్టర్లు ద్వారా ఎముకలు, ముక్కు, గొంతు, చెవి వంటి శాస్త్ర చికిత్సలతో పాటు స్త్రీల వ్యాధులు, చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలు, కంటి చికిత్స, దంత సమస్యలు, ఫిజియోథెరపీ, చర్మ సంబంధమైన వ్యాధులకు తక్కువ ఖర్చుతో చికిత్స చేయడంతో పాటు అలాగే అన్ని రకాల ఎంసీఏఎన్ లు లేబురేటరీ పరీక్షలు, సంతాన భాగ్యము లేని దంపతులకు ద్వారా ప్రత్యేక వైద్య సదుపాయాలు తమ హాస్పిటల్లో అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సదుపాయాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్, సర్పంచ్ స్వర్ణ, ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు సాయికిరణ్, డాక్టర్లు నిషా, గణేష్ కుమార్ దినేష్, నాగేశ్వరరావు, మార్కెటింగ్ మేనేజర్ అనిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## టీచర్ల సమ్మె కు బిఆర్ఎస్ మద్దతు

**- హామీలు నెరవేర్చాలి : ఆర్కాట్ కృష్ణప్రసాద్**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఎస్ ఎస్ వై టీచర్ల హామీలు నెరవేర్చాలని బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ డిమాండ్ చేశారు. పాత మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె నిర్వహిస్తున్న ఎస్ ఎస్ వై టీచర్లకు శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ హాజరై మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఐక్య కార్యాచరణ సమితి జిల్లాలోని 34 మండలాల్లో పనిచేస్తున్న వివిధ విభాగాల్లోని సమగ్ర శిక్ష ఉద్యోగులు డిసెంబర్ 16 నుండి 19వ వరకు పెన్డౌన్ సహాయ నిరాకరణ, 20 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారన్నారు. వారు ఇప్పటికీ పది రోజుల నుండి సమ్మె చేస్తున్నారని, వారి ప్రధాన డిమాండ్ ఉద్యోగ భద్రత, రెగ్యులరైజేషన్, అన్ని విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి మహా పాదయాత్రలో భాగంగా రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో పర్యటించినప్పుడు సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అసెంబ్లీలోనూ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ వేరు కాదని మీరు వీరిని రెగ్యులర్ రైస్ చేయకపోతే మా ప్రభుత్వం వస్తే వెంటనే వీరందని రెగ్యులర్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిరన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర సంవత్సరం కాలం గడిచిన ఇప్పటివరకు ఆ ఊసే లేదన్నారు. రాష్ట్రంలో దాదాపు 27 వేల మంది సమగ్ర శిక్ష ఉద్యోగులు 20 సంవత్సరాల తర్వాత రోడ్డు బాట పట్టారు. వీరందరి జీవితాలను బాగుపరిచే విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని బిఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్ పార్టీ నుండి డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న విషయాన్ని బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకి తెలియజేసి ఈ అంశాన్ని పార్లమెంట్లో కూడా చర్చించి సదరు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తరువాత బిఆర్ఎస్ పార్టీ విచ్చేసి మద్దతు పలికినందుకు సమగ్ర శిక్ష ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఐక్య కార్యాచరణ సమితి తిరుపతి జిల్లా ఉద్యోగుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి, గురునాథం, రాజేంద్ర, రామారావు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

### వికసిత్ సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో

# ప్రజలందరు భాగస్వాములు కండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు యొక్క ఫలాలను అర్హులైన ప్రజలందరు సద్వినియోగం చేసుకోని ఆరోగ్యవంతమైన ధనిక దేశంగా వికసించాలని ప్రధాని నరేంద్రమోడి సంకల్ప లక్ష్యంతో దేశం నలుమూలలు నిర్వహించబడుతున్నదే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమని కోలా ఆనంద్ తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధి శ్రీకాళహస్తి రూరల్ మండలం వెలవేడు పంచాయతీ, గంగలపూడి పంచాయతీ, ఏర్పేడు మండలం బండారుపల్లి పంచాయతీ, కోబాక పంచాయతీ, రేణిగుంట మండలం ఎస్ యు పురం, జీపాలెం పంచాయతీలలో విస్తృతంగా వికసిత్ భారత్ సంకల్ప కార్యక్రమం అధికారకంగా వివిధ రకాలుగా లబ్ధిపొందిన ప్రజలతో సభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీజేపీ సెక్రటరీ, నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్, రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాసులు ఇరువురు మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో ప్రజలే ప్రచారకార్యకర్తలని అర్హత ఉన్న ఏ ఒక్కరూ కేంద్ర ప్రధాని నరేంద్రమోదీ



ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ది పొందకుండా మిగిలిపోకూడదనే గొప్ప లక్ష్యంతో ఈ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం మొత్తం మీద ప్రారంభించారని కోలా ఆనంద్ కుమార్ ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వివరించారు. ప్రతి పథకాన్ని 100 మంది లబ్ధిదారులుంటే 100 మందికి ఆ పథకం చేరాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా మోదీ గ్యారంటీ వ్యాన్ వాడవాడలా వస్తున్నదని కోలా ఆనంద్ అన్నారు. ఆ పథకాలు అమలు చేయడంలో అధికారులు ఎనలేని కృషి చేయాలని అధికారులకు కోలా ఆనంద్ సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సెక్రెటరీ, శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాసులు, జిల్లా సెక్రెటరీ మరియు అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, ఈవో.పి ఆర్ డి. లు మేకల వెంకతరత్నమ్మ, రమణ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కునాటి నాగరాజు, ధర్మరెడ్డి బొబ్బిలి రెడ్డి, వేదం కృష్ణయ్య, రాష్ట్ర ఐ టి సెల్ కో - కన్వీనర్ జీపాలెం తేజోవతి, మండల ఇంచార్జ్ కుప్ప ప్రసాద్, ఓబీసీమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మెండు బాల గురవయ్య యాదవ్, మర్ధాల రమేష్, ఖాయం హరినాధ రెడ్డి, తండ్లామ్ వెంకటరమణ రెడ్డి, ముని కృష్ణా రెడ్డి, ధర్మయ్య యాదవ్, వేముల తిరుపాల్ నాయుడు, వంటరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిలు కోనేటి అయ్యప్ప, మోదుగుల నాగరాజు,ఆర్కాడు వంశీ, పోలి సత్యనారాయణ, సతీష్, శివ, సర్పంచులు బత్తెమ్మ, బుజ్జమ్మ, తానికొండ్ల భారత్ నాయుడు, టి. చెంగల్రాయులు రెడ్డి, సజ్జ హరీష్, పంచాయతీ సెక్రెటరీలు రాధిక, వనజ, టి. సుబ్రమణ్యం, శ్రీనివాసులు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగి దత్తాత్రేయ పరిస్థితి విషమం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పెనుమూరు మండలం కామచిన్నయ్య పల్లి గ్రామ సచివాలయంలో సంక్షేమ,విద్యా సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న వి. దత్తాత్రేయ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానిక ఉద్యోగుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సచివాలయ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న దత్తాత్రేయ పెనుమూరు మండలం కామ చిన్నయ్య పల్లి సచివాలయంలో విధులకు హాజరుకావాలని కావాలని ద్విచక్ర వాహనంపై వస్తూ ఉండగా చంద్రగిరి కోట మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలయ్యాడు, విషయం తెలుసుకున్న కామ చిన్నయ్య పల్లి బూత్ కన్వీనర్ కామసాని లోకేష్ రెడ్డి, దత్తాత్రేయ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ ప్రమాదంలో దత్తాత్రేయ పరిస్థితి విషమంగా ఉండడంతో తోటి సచివాలయ ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు, అలాగే మరి కొంతమంది సచివాలయం ఉద్యోగులు దత్తాత్రేయ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు.



## మద్యం సీసాలు స్వాధీనం

**- పోలీసులు అదుపులో ఒకరు - తొట్టంబేడు ఎస్సై రాఘవేంద్ర**

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం పిల్లమేడు గ్రామంలో నివాసం ఉంటున్న రామ్మూర్తి(52) ఇంటి వద్ద మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం అందుకున్న తొట్టంబేడు పోలీసులు ఎస్సై రాఘవేంద్ర సిబ్బందితో అక్కడికి చేరుకుని ఇంట్లో పరిశీలించగా పది మద్యం సీసాలు ఉన్నట్లు తెలిపారు. దీంతో రామ్మూర్తిని అదుపులోకి తీసుకొని స్టేషన్ కి తరలించామని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా మద్యం విక్రయిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు. డిసెంబర్ 31న పార్టీలు బంద్ కొత్త సంవత్సరం రానున్న నేపథ్యంలో డిసెంబర్ 31వ తేదీన రోడ్లపై పార్టీలు మద్యం సేవిస్తూ ఉండడం ముఖ్యంగా యువత ద్విచక్ర వాహనాలపై అధిక స్పీడ్ తో వెళ్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం వంటివి చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాఘవేంద్ర తెలిపారు, బంగారు భవిష్యత్తు ఉన్న యువకులు మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని దీంతో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు డిసెంబర్ 31వ తేదీన పార్టీలు రోడ్లపై కేక్ కటింగ్ లు చేయరాదని ఓ ప్రకటనలో తెలిపారు.

## అంగన్వాడీలు సమ్మె ఓ చారిత్రాత్మకం

**- ఎర్ర జెండాలు అండగా ఉంటాయి - కందారపు మురళి, వైయస్ మణి, జి భారతి,**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె సుధీర్ఘమైనది..చారిత్రత్మాకమైనది.. వారి పోరాటానికి ఎర్ర జెండాలు అండగా ఉంటాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కందారపు మురళీ ఏఐటియుసి నేత వైయస్ మనీ ఐఎఫ్టియు నాయకురాలు జి భారతి అన్నారు. శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఐఎఫ్టీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు అంగన్వాడీ నాయకులు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం 18వ రోజుకు చేరుకుంది. సమ్మె 20వ రోజుకు చేరుకుంటున్నా కూడా అంగన్వాడిల్లో ఏమాత్రం అలుపు, సొలుపు లేదనీ, జగన్ అంతు చూసే వరకు నిద్రపోరని స్పష్టం చేశారు. అంగన్వాడీల ఆగ్రహ జ్వాలలు మరింత వ్యాప్తి చెందక ముందే ప్రభుత్వం దిగి వచ్చి వారి న్యాయపరమైన కోర్కెలను నెరవేర్చాల్సిందేనంటూ డిమాండ్ చేశారు. సిఐటియు అనుబంధ అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు ప్రసాదరావు, సీఐటీయూ నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గంధం మణి, రేవతి, పుష్ప, సౌజన్య, రాజా, ఐఎఫ్టీయూ నాయకులు భారతి, సక్కుభాయమ్మ, స్వర్ణ, సిద్ధమ్మ పద్మ ,ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కెవిబి పురం

# జగన్ సినిమా అయిపోయింది...ఓటమి భయం పట్టుకుంది

**-జగన్ ప్రతిపక్ష నేతగా కూడా పనికి రాడు.**
**-బటన్ నొక్కుడు పేరుతో జగన్ బొక్కుడు సాగింది.**
**-రాష్ట్రంలో ఓట్ల దొంగలు...ప్రజలారా మీ ఓటు జాగ్రత్త.**
**-కప్పం కట్టించుకోవడానికే పెద్దిరెడ్డి కుప్పం వస్తున్నాడు.**

**రామకుప్పం, మేజర్ న్యూస్ :** గాడితప్పిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టడమే తన లక్ష్యమని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు.సంక్షేమ పథకాలకు బటన్ నొక్కుడు కార్యక్రమం పేరుతో జగన్ బొక్కుడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మండపడ్డారు. ప్రకటనలతో సాక్షి పత్రికకు దోచిపెడుతున్నారని అరోపించారు. రాష్ట్రంలో ఓట్ల దొంగలతో పాటు ప్రజల ఆస్తులు కొట్టేసే దొంగలు కూడా తయారయ్యారని విమర్శించారు. జగన్ సినిమా అయిపోయిందని. .ఓడిపోతున్నాడని ఆయనకు కూడా అర్థమైందన్నారు. సామాజిక న్యాయం అంటున్నారని, రెడ్లలోనూ పెద్దిరెడ్డి, సజ్జల రెడ్డి, సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి తప్ప ఏ రెడ్డీ బాగుపడలేదన్నారు. ఈ నలుగురు రెడ్లు బాగుపడితే రెడ్లంతా బాగుపడినట్లేనా అని ప్రశ్నించారు. జగన్ పాలనలో బలహీన వర్గాలు బాగుపడ్డాయా అని అన్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో..జగన్ సామాజిక న్యాయంలో కూడా న్యాయం అంతే అని చురకలు అంటించారు. మార్చాల్సింది మంత్రులు, ఎమ్మెల్యేలను కాదని..జగన్ ను మార్చాలని తెలిపారు. రామకుప్పం బహిరంగ సభలో చంద్రబాబు శుక్రవారం ప్రసంగించారు. "నా జీవితంలో ఎప్పుడూ చూడని అభిమానాన్ని నేడు రామకుప్పంలో చూశాను. 40 ఏళు గా రామకుప్పం వస్తున్నా...35 ఏళ్లలో ఎన్నోసార్లు సీఎంగా కూడా వచ్చాను కానీ ఇంతటి ఘనస్వాగతం ఎప్పుడూ చూడలేదు. ప్రతి ఒక్కరి గుండెల్లో తెలుగుదేశంపార్టీ ఉంది...అది నా అదృష్టం. చంద్రన్నా మీరే మమ్మల్ని కాపాడాలని ఆడబిడ్డలంతా బయటకు వచ్చారు. పదేళ్ల వయసున్న చిన్నారులు కూడా హుషారుగా వస్తుండటంతో నా వయసు కూడా నేను



మర్చిపోయాను. వయసు నాకు నంబర్ మాత్రమే. మీ ఉత్సాహం చూశాక, మా ఆడబిడ్డల ఉత్సాహం చూశాక..లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తానన్న నమ్మకం ఉంది. మీరు గ్రామగ్రామానికి వెళ్లి ఈ వంద రోజులు పని చేయండి.

కుప్పంలో 30 రకాల కూరగాయలు పండిస్తున్నారు..అన్ని రకాల కూరగాయలు పండుతాయని ఎవరూ ఊహించలేదు. నేను 20 ఏళ్ల క్రితం హైటెక్ అగ్రికల్చర్ విధానం తీసుకొచ్చాను...దాని ఫలితమే ఇప్పుడు ఇన్నిరకాల కూరగాయలు పండుతున్నాయి. చెల్దిగానిపల్లెలో ఇజ్రాయిల్ టెక్నాలజీ తీసుకొచ్చి, మైగ్రో ఇరిగేషన్ ద్వారా ఎస్సీలకు 100 శాతం రాయితీ ఇచ్చాను. మైక్రో ఇరిగిషన్ వల్ల పొదుపుగా నీటిని వాడుకుని మూడు ఎకరాలకు సాగునీరందించవచ్చు. కుప్పంకు నీటి ఎద్దడి లేకుండా చేయాలని చూశాను. హంద్రీనీవాను వి.కోట దాకా తీసుకొచ్చాను.. ఇన్ని రోజులు పట్టించుకోకుండా ఇప్పుడు నేనొస్తున్నానని కాల్వలు కదిలిస్తున్నారు. ఎన్నికలొస్తున్నాయని మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. టీడీపీ ఉండుంటే 2020కే పూర్తై హంద్రీనీవాతో చెరువులను నీటితో నింపేవాళ్లం. నేను పులివెందులకు నీళ్లిచ్చా...నువ్వు కుప్పంకు ఎందుకు నీళ్లవ్వవు.? పెద్దిరెడ్డికి కాంట్రాక్టులు మీదున్న ప్రేమ రైతులపై ఉండదు. హంద్రీనీవా నీళ్లు కావాలి..అది మన హక్కు. నీళ్లు పారించమంటే అవినీతి పారిస్తున్నారు ఈ దొంగలు. నాలెడ్జ్ ఎకనామీతో కుప్పం యువత మారాలని కలగన్నా..అందుకే మెడికల్, ఇంజనీరింగ్, డిగ్రీ,



జూనియర్, యూనివర్సిటీ కూడా తీసుకొచ్చాను. రామకుప్పంలో పిల్లలు నా కోసం స్కూలు నుండి బయటకు వస్తుంటే రాకుండా అడ్డుకున్నారు..వారిని అడ్డుకోవచ్చు కానీ వారి మనసులను అడ్డుకోలేరు. టీచర్లకు కూడా జీతాలు సరిగా ఇచ్చే పరిస్థితి లేదు. ఫీజు రీయింబర్స్ మెంట్ కూడా సరిగా ఇవ్వడం లేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఎగ్గొడుతున్నారు. ప్రకటనల పేరుతో ఇష్టారీతిన దోచుకుంటున్నారు. రాష్ట్రంలో అందరికంటే ఎక్కువ బాధితులు పోలీసులే. అందరు రోడ్ల మీద ఉంటే జగన్ మాత్రం ప్యాలెస్ లో ఉన్నాడు. జనాన్ని మోసం చేశాడు..జాబ్ కేలండర్ ఉందా.? పరిశ్రమలు పెట్టాలంటే వచ్చేవారు లేరు..ఎవరన్నా రావాలన్నా వాటాలడగడంతో రావడం లేదు. అమర్ రాజా కంపెనీ కూడా వెళ్లిపోయింది. లులూ, అదానీ డేటా సెంటర్లు పోయాయి. రేపు జరిగే ఎన్నికలు మీ పిల్లల భవిష్యత్తును నిర్ణయిస్తాయి. పది వేలు ఇచ్చి లక్షలు దోచేస్తే మీ జీవితాల్లో ఎలా వెలుగులు వస్తాయి.? ఇది మోసం కాదా.? అంగన్ వాడీలకు తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తామని చెప్పి..నేను ఎప్పుడు అన్నానని ఇప్పుడు అంటున్నాడు.

వైసీపీ నేతలు కూడా ఈ ప్రభుత్వంలో బాధితులే. ఈ ప్రభుత్వాన్ని చూసి మోసపోయాం..నష్టపోయాం..మేము కూడా రెడ్లమే, రెడ్లు బాగుపడలేదు అని శాంతిపురంలో ఓ తల్లి చెప్పింది. సామాన్య ప్రజలకు కూడా అర్థమైంది...ఆస్తులకు రక్షణ ఉండదని. సర్వే చేసి మీకు చెప్పకుండా రికార్డులు రాసేశారు. కొత్త చట్టం ప్రకారం ప్రైవేటు వ్యక్తుల దగ్గర సమాచారం పెట్టుకుంటాడు. ఒకరు పచ్చగా ఉంటే చూసి ఓర్వలేని వ్యక్తి జగన్. ఎస్సీలపైనే అట్రాసిటీ కేసులు పెట్టారు..కుప్పంలో ఇలాంటివి జరుగుతాయని అనుకోలేదు. ఒక్కొక్కరిపై పది కేసులు పెట్టారు..బానిసలుగా చూసి ఆనందం పొందాలని చూస్తున్నారు. అన్యాయానికి గురైన కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత నాది. పోలీసులను కూడా కోరుతున్నా వచ్చేది కూడా టీడీపీనే..దౌర్జన్యాలు చేసే వారు గుర్తుంచుకోండి సైకో చెప్పిన పనులు చేయొద్దు.

ప్రజల కోసం సూపర్ సిక్స్ తెచ్చాను. మహాశక్తి పథకం ద్వారా ప్రతి మహిళకు రూ.15 వందలు, తల్లికి వందనం ద్వారా రూ.15 వేలు, దీపం పథకం కింద 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. పేదరిక నిర్మూలన కోసం పేదలను పార్టనర్ గా చేర్చి పీపీపీపీ విధానం అమలు చేస్తాం. ఒక మంత్రి ఉన్నాడు మాట్లాడితే కుప్పం వస్తాడు.. కప్పం కోసం కుప్పంకు పెద్దిరెడ్డి వస్తున్నాడు. నువ్వు మంత్రా..దళారివా.? దళారివైతే వ్యాపారం చేసుకో..మంత్రి వైతే సేవ చేయ్. నా మీద దాడి చేయిస్తే భయపడతాననుకుంటున్నారా.? హంద్రీనీవా కాలువ ఇప్పుడు తవ్వుతున్నారు...కాసుల కక్కుర్తితో తవ్వుతున్నారు. ఎవరి డబ్బులవి..ప్రజల డబ్బులు. ఆ ఇంట్లో ఒకరికి మంత్రి, ఒకరికి ఎంపీ ఇచ్చాడు. నేను తలచుకుంటే వాళు రోడ్లమీదకు కూడా వచ్చేవారు కాదు. 175కు 175 మనమే గెలిచి వైసీపీని ఇంటికి పంపుదాం. జగన్ ప్రతిపక్షానికి కూడా పనికిరాడు. బానిసలుగా చూసే పరిస్థితి వచ్చింది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే పీఏ వాటాల్లో తేడా వచ్చి చనిపోయాడు. సాక్షి విలేకరి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో చెప్పండి. విశాఖలో మొన్న కుటుంబ మొత్తం ఆత్మహత్య చేసుకుంది..రాష్ట్రంలో ఏం జరుగుతోంది.? ప్రభుత్వం ఉంది మనో నిబ్బరం ఇవ్వడానికి..కానీ ఇదొక రాక్షస ప్రభుత్వం." అని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

---

## పటిష్ట చర్యలతో నేరాలు అదుపు చేసాం

### వార్షిక సమావేశంలో ఎస్పి పరమేశ్వర రెడ్డి



**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా వ్యాప్తంగా నేరాల అదుపుకు, ప్రజల రక్షణ అనేది గురుతర బాధ్యత గా స్వీకరించి జిల్లా వ్యాప్తంగా నేరాల కట్టడికి సరైన కార్యచరణ ప్రణాళికతో వివిధ పోలీస్ స్టేషన్ల నుండి సూచనప్రాయంగా విధులు నిర్వహిస్తూ నేరాలను గతేడాది కంటే అదుపు చేయగలిగామని తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఓ ప్రైవేట్ హోటల్లో పోలీసు శాఖ వార్షిక నివేదిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రజల మానప్రాణాలకు పోలీసు వ్యవస్థ ఎంతో ప్రాధాన్యత ఇచ్చి వారికి అండగా నిలుస్తుంది అనడంలో తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం సఫలీకృతమైందని చెప్పవచ్చున్నారు. తిరుపతి ఆధ్యాత్మిక కేంద్రం కావడంతో వివిఐపీల తాకిడి ఎక్కువగా ఉంటుందని, వారికి భద్రత కల్పిస్తూనే ప్రజలకు తగిన రీతిలో పోలీసు సేవలను అందిస్తున్నామన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల అదుపునకు ప్రత్యేక కార్యచరణను రూపొందించి, దానికి తగ్గట్టుగా సిబ్బందిని విభజించి ఆయా నేరాలు అదుపునకు కృషి చేశామన్నారు. సైబర్ నేరగాళ్ల చేతులు అమాయక ప్రజలు మోసపోయి రూ.1,11,43,753/- నగదును పోగొట్టుకోగా రూ.73,43,072/- నగదును రికవరీ చేసి భాధితులకు రిఫండ్ చేశామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించే ప్రతి కైంకర్యాలలో, ఉత్సవాలలో, పర్వదిన వేడుకలకు ప్రాంతాల పరంగా పోలీసు సిబ్బందిని బందోబస్తు నిమిత్తం ఏర్పాటు చేసి ఎక్కడ భక్తులకు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ప్రకృతి విపత్తుల కారణంగా తుఫాను ప్రభావంతో తిరుపతి జిల్లాలో పలు ప్రాంతాలలో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొన్నారని, అటువంటి సందర్భాలలో పోలీసు సిబ్బంది ఎంతో ధైర్య సాహసాలను ప్రదర్శించి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా పటిష్ట చర్యలను తీసుకొని వారిని కాపాడడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపిన ట్రాఫిక్ ఈ చలాన్ల కుంభకోణాన్ని బయటపెట్టింది తిరుపతి ట్రాఫిక్కు పోలీస్ వారేనన్నారు. చోరీ సొత్తుల రికవరీ శాతాన్ని 66 శాతం నుంచి 72 శాతానికి పెంచామన్నారు. దేహ సంబంధిత నేరాలు, ఆస్తి సంబంధిత నేరాలు గతేడాది కంటే స్వల్పంగా తగ్గుముఖం పట్టాయన్నారు. బందిపోటు నేరాలు కూడా తగ్గాయి. గతేడాది కంటే రికవరీ రేటు ఆరు శాతం పెరిగిందన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాదిలో కేసుల సంఖ్య 15శాతం మేర తగ్గిందన్నారు. సంచలనాత్మక కేసుల్లోనూ తిరుపతి జిల్లా పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరించి ముద్దాయిలను అరెస్టు చేసి సొత్తు రికవరీ చేయడం జరిగిందన్నారు.

**హత్య కేసుల్లో శిక్షలు :** జిల్లా పరిధిలో పలు పోలీస్ స్టేషన్లో హత్య కేసుల్లో న్యాయస్థానాలలో నేరం నిరూపణ జరిగి ముద్దాయిలకు కోర్టు వారు జీవిత కాలపు కఠిన కారాగార శిక్షతో పాటుగా జరిమానాలు విధించడం జరిగింది.
తడ పోలీస్ స్టేషన్, నాగలాపురం పోలీస్ స్టేషన్, గూడూరు 2-టౌన్ పోలీస్ స్టేషన్, బి.ఎన్.కండ్రిగ పోలీస్ స్టేషన్, నాయుడుపేట పోలీస్ స్టేషన్, కెవిబి పురం పోలీస్ స్టేషన్

**మాదకద్రవ్యాలు-ఎర్రచందనం అక్రమ రవాణాపై :** తిరుపతి జిల్లాలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై వెయ్యికి పైగా అవగాహన సదస్సులు నిర్వహించాం. జనసంచార ప్రదేశాల్లో దాదాపు 800 కు పైగా వారి హోర్డింగ్లను ఏర్పాటు చేసి ప్రచారం చేసాం.

**గంజాయి కేసుల్లో :** 105 గంజాయి కేసులలో 416 మందిని అరెస్టు చేసి సుమారు రూ.1,63,87,600/- విలువ గల 1220.6 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకొన్నాం. 162 ఎక్సైజ్ కేసులలో 184 మందిని అరెస్ట్ చేసి, 673.75 లీటర్ల అక్రమ మద్యాన్ని సీజ్ చేసి, 12 వాహనాలను స్వాధీనం చేసుకున్నాం. 71 నాటు సారా కేసులలో 104 మందిని అరెస్ట్ చేసి, 383 లీటర్ల నాటు సారాను సీజ్ చేసి, 1200 లీటర్లు ఊటను ధ్వసం చేసాం.

**ఎర్రచందనం నిరోధకంలో :** ఎర్రచందనం అక్రమ రావాణాపై నిఘా పెంచడం ద్వారా 15 కేసులు నమోదు చేసి 76 మందిని అరెస్టు చేసి వారి నుంచి సుమారు రూ.9,75,57,042/- విలువ గల 19,298 కేజీల 975 దుంగలను, 34 వాహనాలను స్వాధీనం చేసుకున్నాం. ఒడిస్సా సరిహద్దు నుండి శ్రీలంక దేశానికి అక్రమంగా తరలిస్తుండగా సూళ్ళూరుపేట పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా 8 మంది అంతర్జాతీయ గంజాయి స్మగ్లింగ్ ముఠా సభ్యులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.48,00,000/- ల విలువ కలిగిన 240 కేజీల గంజాయి, 5 సెల్ ఫోన్స్, బొలెరో ట్రక్, ఇన్నోవా వాహనము స్వాధీనం చేసుకున్నాం.
హిస్టరీ షీట్లను తెరచి... దొంగతనాలు-1628, ఎర్రచందనం-597, గాంజా-255, నాటుసారా,లిక్కర్-173, పోక్సో-9, మట్కా-1 మందిపై హిస్టరీ షీట్లు తెరిచి వారిపై నిఘా ఉంచి పర్యవేక్షిస్తున్నాం. మహిళలపై అఘాయిత్యాలను నివారించాలనే ఉద్దేశ్యంతో దిశా పెట్రోలింగ్ ను 2 విభాగాలుగా విభజించి పాఠశాల పిల్లలకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్ గురించి వివరిస్తూ, సైబర్ నేరాలు, కాల్ మనీ వంటి నేరాలపై మహిళలకు అవగాహన కల్పించి, ముఖ్యమైన ప్రాంతాలలో 24/7 గస్తి కాస్తూ, అవసరమైన చోట కౌన్సెలింగ్ చేస్తూ మహిళలకు రక్షణగా నిలిచామన్నారు. అనంతరం తిరుపతి జిల్లా నందు కానిస్టేబుళ్లు గా పనిచేస్తూ ఉండి ప్రస్తుతం ఏపీ ఎస్ ఎల్ పి ఆర్ బి ఎస్ఐ ఆర్ ఎస్ ఐ రిక్రూట్మెంట్ లో ఇద్దరు జోన్-4 నందు ఎస్సై లు (పూర్ణ చంద్రిక, డబ్ల్యుపిసి-2245, వెస్ట్ పోలీస్ స్టేషన్, సుధీర్ కుమార్ రెడ్డి పిసి-3235, పెళ్లకూరు పోలీస్ స్టేషన్) గా మరియు ఆర్ఎస్ఐ గా నియమితులైన ముగ్గురు అభ్యర్థులను సన్మానించి ప్రోత్సహించారు. అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, కులశేఖర్ శాంతి భద్రత, శ్రీమతి విమల కుమారి నేర విభాగం, రాజేంద్ర సెబ్, లక్ష్మీనారాయణ రెడ్డి ఏఆర్, జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

---

## ఘనంగా రెడ్ బకెట్ బిర్యానీ ప్రారంభం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

స్థానిక లీలామహల్ సమీపంలోని ఎస్బిఐ బ్యాంకు పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్డి బకెట్ బిర్యానీ సెంటర్ ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ డాక్టర్ శిరీష పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఆరంభించారు.

ఈ సందర్భంగా ఆ బ్రాంచ్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రముఖ రెడ్ బకెట్ బిర్యానీ సమస్త దక్షిణ భారతదేశంలో సుమారు 180 బ్రాంచ్ లు కలిగి ఉందన్నారు. రుచికరమైన బిర్యాని అందించడంలో ఈ సంస్థ ప్రసిద్ధి చెందిందన్నారు. తిరుపతిలో మొట్టమొదటిసారిగా ఈ బ్రాంచ్ ని ఏర్పాటు చేయడం సంతోష్కరమన్నారు. కేవలం 129 రూపాయలు నుంచే చికెన్ బిర్యానీ అందుబాటులో ఉంటుందన్నారు. సింగల్, ఇద్దరికీ, ముగ్గరికి, నలుగురుకి, 5 మందికి, 10 పదిమంది చొప్పున ఫ్యామిలీ ప్యాక్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. రుచి, శుచి విషయంలో రాజీ లేకుండా, అన్ని రంగాల ప్రజలు మెచ్చే విధంగా బిరియాని అందుబాటులో ఉంచామన్నారు. అనుభవజ్ఞులైన పాకశాస్త్ర ప్రవీనులచే ఆహార పదార్థాలు తయారు చేస్తున్నామన్నారు. మావద్ద చికెను, మటన్, ఫిష్, రొయ్యలు, వెజ్ బిర్యానీ, చికెన్, మటన్ పకోడీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, ఆర్ బి బి నిర్వాహకులు రవీంద్రారెడ్డి, సురేష్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పాల్గొన్నారు.

# శాంతిపురం, కుప్పంలో

## చంద్రబాబు పర్యటన దృశ్యాలు

